


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 28 | జూలై | 2025 | పేజీలు : 17


## గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**ముల్కనూరు ప్రజా గ్రంథాలయం కథోత్సవం-2025 విజేతలకు బహుమతుల ప్రధానం**



భీమదేవరపల్లి, జూలై 27(మేజర్ న్యూస్ సూర్య): జ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు లోని అంచూరి ఫంక్షన్ హాలులో ముల్కనూరు ప్రజా గ్రంథాలయం కథోత్సవం-2025 నమస్తే తెలంగాణ- ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం, ముల్కనూర్ సాహితీ పీఠం సంయుక్తంగా జాతీయస్థాయి కథల పోటీల విజేతలు, కోడూరి రాజయ్య స్మారక క్విజ్ మిగతా 3లో..



# అభివృద్ధి చెప్పుకోలేకే చెడిపోయాం

**ఇకనైనా పార్టీ ప్రతిష్ట కోసం కార్యకర్తలు పని చేయాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి**

**ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను వివరించాలి**

**దున్నపోతు నిద్రపోతున్న ప్రభుత్వాన్ని మనమే నిద్రలేపాలి**

**రాబోయే సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్ ను గెలిపించాలి**

**భూపాలపల్లి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్**

**భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జూలై 27 మేజర్ న్యూస్:** మన ప్రభుత్వం పదేళ్లపాటు చేసిన అభివృద్ధిని చెప్పుకో లేక చెడిపోయామని ఇకనైనా కార్యకర్తలు పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ల మిగతా 2లో..



## జాతర చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించేందుకు కృషి

**జంపన్నవాగు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి**

**150 కోట్లతో శాశ్వత నిర్మాణ పనులు చేపడతాం**

**వనదేవతలకు మొక్కులు: మంత్రి సీతక్క**



తాడ్వాయి జూలై 27మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసి ఆరాధ్య దైవాలు సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెల ఆవరణలో మాస్టర్ ప్లాన్ తో చేపట్టే ఆధునీకరణ పనులు పూజారుల అభిప్రాయం మేరకే దేవతల ప్రసిస్త్యం ముందు తరాలకు అందించేందుకు శాశ్వత నిర్మాణ పనులు చేపడతామని మిగతా 3లో..



## రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను గ్రామ గ్రామాన నిలదీయాలి**

**వరంగల్ ఎయిర్ పోర్ట్ కు రాణీ రుద్రమదేవి పేరు పెట్టాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

హనుమకొండ, జూలై 27, మేజర్ న్యూస్ సూర్య: రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందని, రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను గ్రామ గ్రామాన నిలదీయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత అన్నారు. ఆదివారం హనుమకొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూరాహుల్ మిగతా 2లో..

## విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి**




వరంగల్, జూలై 27, మేజర్ న్యూస్ సూర్య: పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ పట్టణంలోని ఉర్స్ కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో

# అభివృద్ధి చెప్పుకోలేకే చెడిపోయాం

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలకు దిశా నిర్దేశం

మొదటి పేజీ తరువాయి..

ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ కనీసం మున్సిపాలిటీ హోదా లేని భూపాలపల్లి ని జయశంకర్ సార్ పేరున జిల్లాగా ఏర్పాటు చేశామని ఒకప్పుడు కలెక్టర్ ఎస్పీలను కలవాలంటే సుమారు 60 కిలోమీటర్ల దూరం వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. కానీ నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ భూపాలపల్లిని జిల్లా గా ఏర్పాటు



చేశారన్నారు. కనీసం డిగ్రీ కాలేజీ లేని భూపాలపల్లిలో నేడు వైద్య కళాశాల ఏర్పాటు చేశామని కేటీఆర్ అన్నారు. భూపాలపల్లి ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మనం ప్రజలకు వివరించడంలో విఫలమయ్యామన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల పక్షాన పోరాడాలని దున్నపోతు నిద్రపోతున్న ప్రభుత్వాన్ని నిద్ర లేపాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు.ఇకనైనా కార్యకర్తలు ఒకరిపై ఒకరు ఆధారపడకుండా పార్టీ



అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వచ్చే



స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. మనకు తల్లి లాంటి పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్ ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బండ ప్రకాష్ , మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి తాటికొండ రాజయ్య నన్నపనేని నరేందర్, టీబీజీకేస్ నాయకులు మిరియాల రాజిరెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వికలాంగుల సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి

### తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి 'నైతిక నియమాలు – మీడియా చట్టాలు' అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు . పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతో పాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచురించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగు తుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, వర్కింగ్ జర్నలిస్ట్, నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు. భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ, ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరఫున నిర్వహిస్తామని అన్నారు.ప్రముఖ సంపాదకులు కె. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు– మీడియా , ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్, బ్యూరో ఆఫ్ నెట్వర్క్ వెలుగు ఇంచార్జ్ చిల్ల మల్లేశం భాష, తప్పొప్పులు, దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు.ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పదజాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమం లో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు, మేనేజర్ శైలేష్ రెడ్డి, టియుడబ్ల్యూజే (ఐ జె యు) అధ్యక్షులు రామ్ చందర్ ,ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గా ప్రసాద్ ,తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం



మొదటి పేజీ తరువాయి..

గాంధీని తీసుకొచ్చి కాంగ్రెస్ నేతలు వరంగల్ లో రైతు డిక్లరేషన్ చేయించారని , రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అమలు చేయలేకపోయిందన్నారు.రైతు డిక్లరేషన్ వల్ల వరంగల్ రైతులు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేశారని, నమ్మి ఓటేసిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. ఎన్నికల కోసం రాహుల్ గాంధీ వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ ఇచ్చారని రాహుల్ గాంధీ మళ్లీ వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ అమలు చేయాలన్నారు. రైతు డిక్లరేషన్ లో మొట్టమొదటి అంశం రుణ మాఫీ హామీ అని రైతు మాఫీని సాగదీసి సాగదీసి అమలను ప్రకటించిన 50 శాతం మంది రైతులకు ఇంకా రైతు రుణ మాఫీ కాలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హామీని నమ్మి అనేక మంది రైతులు కొత్తగా రుణాలు తీసుకున్నారని కానీ వారి రుణాలను మాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు .కౌలు రైతులకు ఏడాదికి రూ 15 వేలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి కౌలు రైతుల గురించి మాట్లాడడం లేదని, కౌలు రైతులను మరిచిపోయినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ఏం శిక్ష వేయాలన్నారు. రైతు బంధు నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగవేసిందని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టడానికి ఇటీవల రైతు భరోసాను ప్రకటించారని పేర్కొన్నారు.అన్ని పంటలకు మద్ధతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, మద్ధతు ధరపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.రైతు కూలీలకు సంవత్సరానికి రూ 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారుని , కోటి ఉపాధి హామీ కార్డులు ఉంటే కేవలం 20 లక్షల మందికే ఇస్తామన్నారు. కానీ వారికి కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు.ధరణితో నష్టం జరిగిందని కాంగ్రెస్ దుష్ప్రచారం చేసిందని కాంగ్రెస్ తెస్తానన్న భూమాత ఎక్కడా కనిపించడం లేదని పేర్కొన్నారు.పాత ధరణి వ్యవస్థనే బాగుందని రైతులు అంటున్నారని తెలిపారు. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామని ప్రభుత్వం ఊదరగొట్టిందని కానీ నకిలీ విత్తనాలను కట్టడి చేయడానికి ఏ మాత్రం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు.సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ,వరంగల్ అభివృద్ధికి కేసీఆర్ మొదలుపెట్టిన పనులను ముందుకు తీసుకెళ్లకుండా రేవంత్ రెడ్డి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.మామునూరు ఎయిర్ పోర్టుకు రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని దీనిపై కేంద్ర మంత్రి కి, ముఖ్యమంత్రికి లేఖ రాస్తామన్నారు. ఆగస్టు 6న జయశంకర్ జయంతి ఉత్సవాలను వరంగల్ లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు.రైతుల పొలాల్లోకి కృష్ణా, గోదావరి నీళ్లను మళ్లించాలని తెలంగాణ ఉద్యమం సాగిందని రాష్ట్రం ఏర్పడక ముందు 12 నుండి 13 సంవత్సరాల్లో 789 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి అప్పటి ప్రభుత్వం దాదాపు 400 మంది రైతు కుటుంబాలకు రూ. 5 లక్షలు ఇచ్చిందన్నారు.మిగతా వాళ్లకు చట్టరీత్యా సహాయం చేయలేకపోతే తెలంగాణ జాగృతి తరపున 389 మంది రైతు కుటుంబాలకు నాలుగేళ్ల పాటు ప్రతీ నెల 4500 పెన్షన్ గా అందించినట్లు తెలిపారు. రైతుల సమస్యలపై, రైతుల కోసం తెలంగాణ జాగృతి సంస్థ ఎంతో కృషి చేసిందన్నారు. రైతుల కోసం కేసీఆర్ రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని, మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువులను బాగు చేశారన్నారు. సమావేశం లో దాస్యం విజయ్ భాస్కర్, జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు





మొదటి పేజీ తరువాయి..

పోటీ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మారుతున్న కాలంలో సమాజంలో ఉన్నటువంటి చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియాలంటే చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఇందుకు గ్రంథాలయాలు దోహదపడతాయన్నారు. ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయం జ్ఞానానికి వేదికగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని, ప్రజా గ్రంథాలయాలు ఏర్పాటు ద్వారా సమాజ నిర్మాణానికి అంకురార్పణ చేయాలన్నారు. గ్రంథాలయం సమాజానికి ఉపయోగపడాలన్నారు. నేటి సమాజంలో బంధాలు తగ్గిపోతున్నాయని అన్నారు. సమాజంలో చిన్న చిన్న కారణాల వల్ల అనేక అనర్థాల వరకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. విద్యను అంది పుచ్చుకున్న వారు జీవితంలో ఎదిగారని అన్నారు. విద్యకు ఎవరూ కూడా దూరంగా ఉండవద్దని, చుట్టూ ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. సామాజిక స్పృహ ను కలిగి ఉండాలని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ.. కథోత్సవానికి 470 కథలు రావడం గొప్ప విషయం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కథలు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. రాష్ట్రంలో ముల్కనూరు ప్రజా గ్రంథాలయాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలుగు సాహిత్యానికి ముల్కనూరు వేదిక గా నిలవడం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి ఓ ఎస్ డి వేముల శ్రీనివాసులు మాట్లాడుతూ.. సొంత ఊరికి సహాయపడాలనే ఉద్దేశంతో పలువురుతో కలిసి ప్రజా గ్రంథాలయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.12లక్షలు గ్రంథాలయ అభివృద్ధికి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రంథాలయంలో చదువుకున్న వారిలో దాదాపు 30మంది వరకూ వివిధ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కథోత్సవానికి హాజరయ్యారని తెలిపారు. సాహిత్యానికి ముల్కనూర్ సాహితీ పీఠం పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కథోత్సవం ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు, యువతకు సూచించారు. ఇక్కడి యువత సివిల్స్ లో విజయం సాధించాలన్నారు. సాహిత్యం పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ..సాహిత్యంలో ముల్కనూర్ ను మోడల్ గా తీసుకెళ్లాలని సూచించారు. తెలుగు వారంతా ఒక్కటే అనే విధంగా కథోత్సవ పోటీలు నిర్వహించారని పేర్కొన్నారు. ప్రముఖ కవి అందెశ్రీ మాట్లాడుతూ.. తెలంగాణ స్వరాష్ట్రం కోసం పార్లమెంట్ లో గళమెత్తిన విషయం ఇంకా మనసులో నిలిచి ఉందని, తన జీవితాంతం గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. ముల్కనూర్ సాహితీ రథచక్రం ముందుకు కదలాలని ఆకాంక్షించారు. సహకార సంఘం, డెయిరీ నిర్వహణ తో ఎంతో గుర్తింపును ముల్కనూర్ సాధించిందన్నారు. సమాజంలో వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయని. అలాంటి వృద్ధులకు ప్రజా గ్రంథాలయం పొద్దుపొడుపు కావాలని ఆకాంక్షిచారు. ములుకనూరు ఎంతో గొప్ప ఊరు అని పేర్కొన్నారు. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు వంగ రవీందర్, కోశాధికారి లక్ష్మయ్య, ముల్కనూరు సాహితీ పీఠం కమిటీ ప్రతినిధులు, పలువురు కవులు రచయితలు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతర చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించేందుకు కృషి

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.ఆదివారం మేడారంలో సమ్మక్క సారలమ్మ కోమలి ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు .అనంతరం అమ్మవార్ల గద్దెలను దర్శించుకుని ఆదివాసి ఆచార సంప్రదాయాల ప్రకారం పసుపు,కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ముందుగా వారికి గిరిజన సాంప్రదాయం ప్రకారం డోలు,సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.పూజారులు దేవాదాయశాఖ అధికారులు మంత్రిని సన్మానించారు.ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగు మహాజాతరకు ప్రస్తుతం నిత్యం వేలాదిమంది భక్తులు దర్శించుకుంటున్నారని భక్తుల సౌకర్యార్థం పూజారుల అనుమతితోనే గద్దెల ఆవరణలో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టనున్నామని వివరించారు. అంతేకాకుండా ఈ జాతర చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని లక్ష్యంతో సుమారు 150 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని వివరించారు. ప్రస్తుతం జాతర పరిసరాల్లో వివిధ రకాల పనులు సాగుతున్నాయని జంపన్న వాగు పరిసరాల్లో పర్యాటకశాఖ అనుమతితో టూరిజం ప్రాంతంగా ఆధునికరించేందుకు ఏర్పాట్లు చేస్తామని





అన్నారు. అంతేకాకుండా నిత్యం రాకపోకలు ఎక్కువ అవుతున్నందున గద్దెల ప్రాంగణం నుంచి జంపన్న వాగు వరకు రోడ్డు వెడల్పు చేపడతామని తెలిపారు. దేవతల గద్దెలను దర్శించుకునేందుకు వరుసగా అమ్మవార్ల గద్దెలు నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఒకే వరుసలో దేవతల గద్దెలు ఉండటం వలన భక్తులు సునాయాసంగా దర్శించుకోనేందుకు వీలుగా ఉందని పోలీసులు పూజారులు అధికారులు సమక్షంలోనే గద్దెల ఆవరణలో శాశ్వత పనులు చేపడతామని వివరించారు. ఇందులో ఎలాంటి అపోహాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్,ములుగు డి.ఎస్.పి రవీందర్, తాడ్వాయి మండల కమిటీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ అధికారులు,పూజారులు మండల నాయకులు,కార్యకర్తలు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మండల స్థాయి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు లోపు ఉప్పల్ ఆర్ఓబి పనులు పూర్తి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ హెచ్చరికతోనే బండి కండ్లు తెరుచుకున్నాడు**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్**

కమలాపూర్ జూలై 27 మేజర్ న్యూస్ సూర్య : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సూచన మేరకు ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనులను ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. రైల్వే అధికారులతో గంగాడి కృష్ణారెడ్డి ఆర్ఓబి నిర్మాణ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ఉప్పల్ ఆర్వోబీ పనులకు మోక్షం కలిగిందన్నారు. ఆర్వోబీ పనుల్లో కీలక ఘట్టమైన గడ్డర్ల బిగింపు పనులను రైల్వే శాఖ అధికారులు కొద్దిసేపటి క్రితం పూర్తి చేశారని తెలిపారు. ఉప్పల్ ఆర్వోబీ పనుల్లో గడ్డర్లు బిగింపు పనులే అత్యంత ముఖ్యమైనవని, ఎందుకంటే ఈ గడ్డర్లు బిగించాలంటే ఆ రైల్వే లేన్ పై వెళ్లే రైళ్ల రాకపోకలను 3 నుండి 6 గంటల పాటు నిలిపివేయాల్సి ఉంటుందని వివరించారు. గడ్డర్లకు బిగింపుకు అవసరమైన క్రేన్ రాష్ట్రంలో అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుండి తెప్పించారని పేర్కొన్నారు. ఆర్ఓబి పనులు స్పీడ్ అప్ చేయాలని ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే శాఖ అధికారులను పిలిపించుకుని మాట్లాడారని , ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సత్వరం పూర్తిచేయాలని బండి సంజయ్ ఆదేశించడంతో పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆర్ఓబి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని,





సూర్య

14 Jul 2025 - Page 8

అధ్యక్షా ఎక్కడ? రైల్వే ఫ్లైఓవర్ ను కూల్చుతా అంటిరి

సెప్టెంబర్ లోపు ఆర్వోబీని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రైల్వే శాఖ అధికారులు తెలియజేశారని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఆకుల రాజేందర్ మండల అద్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాజీ అధ్యక్షుడు కట్కూరు అశోక్ రెడ్డి ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు మండల నాయకులు భోగి భిక్షపతి రావుల ఆకాష్ చిట్టి సుందరయ్య ర్యాకం సుధాకర్ ఐకెపి రవి మొగిలి భోగి వంశీ తూర్పాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హెచ్చరిక తోనే ఆర్వోబి పనులు షురూ

కరీంనగర్ పార్లమెంటు సభ్యుడుగా కేంద్ర మంత్రి గా ఉన్న బండి సంజయ్ కుమార్ ఏండ్లు గడుస్తున్న ఉప్పల్ అర్వోబి పనులు పూర్తి చేయించడం లో విఫలం అయ్యారని వెంటనే వారి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఆధ్వర్యంలో జులై 13 వ తేదిన ఉప్పల్ ఆర్ఓబి బ్రిడ్జి నిర్మాణ స్థలం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హెచ్చరిక తోనే పనులను షురూ చేశారని తెలిపారు. ఉప్పల్ ఆర్వోబీ పూర్తి కాక ప్రయాణికులు ఎంత ఇబ్బంది పడుతున్నారో బండి సంజయ్ వచ్చి చూస్తే తెలుస్తుందని అన్నారు. ఆగస్టు లోగా పనులు పూర్తి చేయకపోతే బండి సంజయ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలన్నారు. ప్రజల కష్టంలో కాంగ్రెస్ పార్టీ తోడు ఉంటుందనడానికి ఇదొక నిదర్శనమని అన్నారు. అరేండ్లుగా ఆర్వోబి పనుల అలస్యంతో ఇబ్బంది పడిన ప్రజలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ కి బుద్ధి చెప్తారని అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలకు కర్రు కాల్చి వాత పెట్టాలి



**కోటి మంది ని కోటీశ్వరులను చేస్తామన్న**
**రేవంత్ మాటలు కోటలు దాటాయి**
**రేవంత్ ది కమీషన్ల పాలన!**
**టెక్స్ టైల్స్ టెండర్ల పేరుతో దోపిడి**
**ఆడబిడ్డ లకు ఒక్కొక్కరికి 50 వేల చొప్పున బాకీ ఉన్న రేవంత్ రెడ్డి**
**పరకాలలో జరుగుతున్న అవినీతి పై అసెంబ్లీలో నిలదిస్తాం**
**ఓట్ల సమయంలో రేవంత్ కు రైతుల పై ప్రేమ**
**స్థానిక ఎన్నికల లబ్దికే రైతు బంధు కేటీఆర్**

పరకాల, జూలై 27, మేజర్ న్యూస్ సూర్య: కమీషన్లు వచ్చే చోటనే కాంగ్రెస్ పాలకులు పని చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం పరకాలలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పరకాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమంలో కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పరకాలలో జరుగుతున్న అవినీతిపై అసెంబ్లీ లో నిలదీస్తామని తెలిపారు. ఆరు గ్యారంటీలని చెప్పి కాంగ్రెస్ ప్రజలను బురిడి కొట్టించారని పేర్కొన్నారు. ఇంట్లో ఉన్న అత్తా కోడళ్ల కు పింఛన్లు ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశారని తెలిపారు. అత్తకు 4 వేలు , కోడలికి రూ 2500 ఇస్తామని చెప్పి ఇచ్చిందే లేదన్నారు. ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి 50 వేల చొప్పున రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం అని చెప్పి మభ్య పెట్టారని మండి పడ్డారు. రైతుబంధు 1 5 వేలు ఇస్తామని రెండు నెలలు ఎగ్గొట్టారని తెలిపారు. ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తుందని ఎద్దేవ చేశారు. సమయం దొరికినప్పుడే కాంగ్రెస్ నేతలకు వాత పెట్టాలని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతల బెదిరింపు లకు ఎవరూ భయపడొద్దని స్పష్టం చేశారు. కర్రు కాల్చి వాత పెట్టక పోతే కాంగ్రెస్ నేతలకు బుద్ధిరాదని చెప్పారు. బీఆర్ఎస్ హయంలో ఎరువు ల కోసం క్యూలైన్ లో నిలిబడిన రోజులు ఉన్నాయా అని ప్రశ్నించారు. పరకాలలకు వస్తుంటే పలు చోట్ల రైతులు క్యూలైన్ లో నిలబడి కనిపించారని తెలిపారు. ముఖ్యమంత్రికి సమయానికి యూరియా ఇచ్చే సోయి లేదని విమర్శించారు. గృహలక్ష్మీ పథకం కింద పరకాల మహిళ లకు 3 వే ల గృహలక్ష్మి పథకం కింద పరకాల నియోజకవర్గంలో 3వేల ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. పథకం పేరు మార్చి లబ్దిదారులకు ఇళ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరినప్పటికి పట్టించుకోలేదని పేర్కొన్నారు. పరకాలలో 3వేల మందికి లబ్ది చేకూరే వరకు పోరాటం చేసామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన తీర్పిస్తే ప్రభుత్వం దిగి వచ్చి పథకాలను అమలు చేస్తుందని కేటీఆర్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఇంటికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను ఆదరించాలని, కేసీఆర్ వచ్చిండని కడుపులో పెట్టుకుని చూసుకోవాల న్నారు. అనతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి , ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీని వాస్ రెడ్డిలు మాట్లాడారు. సమావేశంలో మండలి చైర్మన బండా ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ బీఆర్ఎస్ ప్రజా తినిధులు పాల్గొన్నారు.







## అణు శాస్త్రవేత్త గా ఖిల వరంగల్ విద్యార్థి



వరంగల్ జులై 27 మేజర్ న్యూస్ (సూర్య): ఖిలావరంగల్ కు చెందిన నాయిని కమల్ ముంబైలోని బాబా అటామిక్ రిసెర్చ్ సెంటర్ (బార్క్-బాబా అణు పరిశో ధన కేంద్రం)లో అసిస్టెంట్ సైంటిస్టు ఉద్యోగం సాధించారు.ఆగస్టు 1న విధుల్లో చేరనున్నారు.బార్క్ లో న్యూక్లియర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మెటలర్జి విభాగంలో ఒక సంవత్సరం ఓరియంటేషన్ కోర్సు పూర్తి చేసిన కమల్ తనదైన ప్రతిభతో ప్రథమ స్థానం సాధించారు. పీకే మిశ్రా చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు.

## వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# పోచమ్మకు బోనాలు

### పాల్గొన్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట కవిత

నర్సంపేట జులై 27మెజర్ (న్యూస్): సూర్య చెన్నారావుపేట మండలం పాత





ముదుంపురం గ్రామంలోనిర్వహించిన వేములపల్లి మొగిలిఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు ఆదేశాల మేరకుజాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కవితక్క మాట్లాడుతూ పాత ముద్దుంపురం గ్రామ ప్రజలకు పోచమ్మ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది మరియు జాగృతి మాజీ చెన్నారావు పేట అధ్యక్షులు మూడు రమేష్ నాయక్ కవిత ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# ముల్కనూరు స్త్రీ శక్తి దేశానికే ఆదర్శం



మహిళల ఆర్థిక స్థిరత్వానికి నిదర్శనం 'ముల్కనూర్ డెయిరీ'

2300 మంది సభ్యులు, 80 వేల లీటర్ల పాల సేకరణ, రూ.200 కోట్ల వ్యాపారం

జాతీయస్థాయిలో రెండుసార్లు అవార్డులు

నేడు స్వకృషి మహిళా డెయిరీ 23వ మహాసభ





భీమదేవరపల్లి, జూలై 27(మేజర్ న్యూస్ సూర్య): కరువు విలయతాండవం చేస్తున్న సమయంలో ముల్కనూరు సహకార గ్రామీణ బ్యాంకు తోడ్పడుతో జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ముల్కనూరులో డెయిరీ ఏర్పాటు చేశారు. అలా ముల్కనూరు మహిళా డెయిరీ కి బీజం పడింది. మహిళా మణులు స్వయంకృషితో ఎదగాలని ఆకాంక్షతో ముల్కనూరు కో-ఆపరేటివ్ గ్రామీణ బ్యాంకు సహకారంతో 2002 వ సంవత్సరంలో నెలకొల్పిన స్వయంకృషి మహిళ సహకార డెయిరీ ని స్థాపించారు. నాణ్యమైన పాలను సరఫరా చేస్తూ అనతి కాలంలోనే నాలుగు జిల్లాల్లో వ్యాపారాన్ని విస్తరించి, నేడు 203 సంఘాలతో 23,045 మంది మహిళా సభ్యులు 80 వేల లీటర్లు పాలు సేకరణ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం రూ.200 కోట్ల వ్యాపారం చేస్తూ జాతీయస్థాయిలో గుర్తింపు సాధించారు. ఇందుకుగాను జాతీయస్థాయిలో రెండుసార్లు డెయిరీ అవార్డులు అందుకుంది. ఎన్ డి బి సహకారంతో రూ.12 కోట్లతో కొత్త ప్లాంటును ఏర్పాటు చేసుకొని వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నారు.

### నేడు స్వకృషి మహిళా డెయిరీ 23వ మహాసభ

ముల్కనూర్ డెయిరీ కేంద్రంగా ఏర్పాటు చేసుకొని పాలను డెయిరీ కి తరలిస్తారు. యంత్రాల ద్వారా పాలను శుద్ధి చేసి పాలను ప్యాకెట్లుగా చేస్తారు. ఇక్కడికి వచ్చే పాలతో నెయ్యి, స్వీట్స్, పెరుగు, మజ్జిగ, లస్సి తయారుచేస్తారు. వీటిని రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాలకు.. దేశ విదేశాలకు సైతం మార్కెటింగ్ చేస్తూ ముల్కనూరు మహిళా పాల డెయిరీ అంటే ఒక ఉమెన్ బ్రాండ్ అనేలా కితాబులు అందుకుంటున్నారు. కాగా నేడు డెయిరీ ప్రధాన కార్యాలయంలో 'ముల్కనూర్ స్వకృషి మహిళ డెయిరీ' 23వ మహాసభ నిర్వహించనున్నట్లు అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జిఎం భాస్కర్ రెడ్డి తెలిపారు.





# కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై ఝాన్సీ రెడ్డి ఫైర్

**రేవంత్ రెడ్డి పై చేసిన అసభ్య వ్యాఖ్యలపై పాడి కౌశిక్ రెడ్డిని తీవ్రంగా తప్పుబట్టిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**

తొర్రూర్ జూలై 27 మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ రేవంత్ రెడ్డి పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన అసభ్య, అనుచిత వ్యాఖ్యల పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఝాన్సీ రెడ్డి పత్రిక ప్రకటనలోమాట్లాడుతూ – 'ప్రజల రుచికి విరుద్ధంగా, వ్యక్తిగత దూషణలతో రాజకీయాలను కలుషితం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజల కోసం 24 గంటలూ పనిచేసే ముఖ్యమంత్రిపై ఈ విధమైన విమర్శలు పూర్తిగా అనైతికం అవివేకపూరితమైనవి' అని పేర్కొన్నారు.తన రాజకీయ హేతువుల కోసం అసభ్యంగా మాట్లాడే అలవాటు ఉన్న కొంతమంది వ్యక్తులు పార్టీ గౌరవాన్ని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గౌరవాన్ని కాపాడేందుకు ఇటువంటి వ్యాఖ్యలపై పార్టీ



స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.'కాంగ్రెస్ పార్టీ అనేది సిద్ధాంతాల పట్ల కట్టుబాటుతో కూడిన పార్టీ. రేవంత్ రెడ్డి గారు పాలనాపరంగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల సంక్షేమం కోసమే. అటువంటి నాయకుడిపై వ్యక్తిగత దాడులు చేయడం తగదు,' అని ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు.




## ఘనంగా శ్రావణమాసం భోనాలు

వర్ధన్నపేట జూలై 27 (మేజర్ న్యూస్ సూర్య): శ్రావణమాసం ప్రారంభం కావడంతో వర్ధన్నపేట మున్సిపలిటి పట్టణ కేంద్రంలో బోనాల పండుగా సందడి మొదలైంది. అదివారం పట్టణంలో పోచమ్మ తల్లికి విశ్వబ్రహ్మణ కులస్తులు, కుటుంబ సభ్యులతో ఇంటిల్లి పాదీ కొత్త దుస్తులు ధరించి అమ్మవారికి తొలి బోనాలు సమర్పించారు. పాడి పంట సమృద్ధిగా రావాలని వర్షాలు సమృద్ధిగా వచ్చి కుటుంబ సభ్యులు అందరూ ఆనందంతో ఉండా లని పోచమ్మతల్లిని ప్రార్ధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూల్లాచారి, కుమారస్వామి, విష్ణు, శ్యామ్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.



### ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు

# ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక

### మంత్రి సీతక్క


తాడ్వాయి జూలై 27మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని మంత్రి సీతక్క అన్నారు.ఆదివారం మండలంలోని మేడారం ఐటిడిఎ ప్రాంగణంలో నార్లపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీని వీడి తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,నార్లపుర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు సంజీవ రెడ్డి ఆద్వర్యంలో రాష్ట్ర మంత్రి సీతక్క సమక్షంలో పార్టీలో చేరారు.వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలోని వారు ఇస్రం దయాకర్,కొడిషలు నవీన్,జీడి అనీల్ ,గంధం రమేష్,తాలూకా వెంకన్న,మిరియాల తిరుపతి , దోమల రాజు కుమార్, నాగల్లి కుమార్, కన్నె బోయిన మహేష్ , చీమల నితిన్,ఇరుల్లి రాజు, భూక్యా రాజు,సంకే రాకేష్ , తాలూకా దేవక్క ,గంధం సునీత, అత్మకూరి అనిత,నీరేటి శ్రీరాములు, ఎన గంటి రాము , బోడ మహేష్ ,బోడ రాము,దొడ్డి సంజీవ,నాగల్ల పొషాలు, చాగంటి యాదగిరి,మాచర్ల సంపత్,తాటి సంపత్, మహిళలు పార్టీలోకి చేరారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పేదలకు అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని





అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదవాళ్లను గుర్తించి ఇవ్వడం రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు వెళ్ళి సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకు వెళ్లాలని సూచించారు.మేడారంలో టూరిజంను ఏర్పాటు చేయనున్నారు. చుట్టూ పక్కన ఉన్న గ్రామాలలో ఉన్న యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోల్లు రమేష్ కుమార్ ముదిరాజ్,సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,మాజీ సర్పంచులు ఇర్ప సునీల్,మంకిడి నరసింహ స్వామీ,మాజీ ఎంపిటిసి బత్తిని రాజు,ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న ,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్,జిల్లా నాయకులతో పాటు బొప్ప వినోద్ ,సంకే శ్రావణ్ , తామస్ రెడ్డి ,ఎనగంటి నరేష్,మాచర్ల రాజు,ఎనగంటి రామయ్య,మడకం శోభన్ , నూనావత్ శ్రీను, కల్వల సమ్మయ్య,కుక్కల ఉప్పలయ్య , చార్ నేతాజీ ,తోలేం కృష్ణ , మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్లపల్లి సాయిబాబా ఆలయంలో వైభవోపేతంగా శిఖర కలశ ప్రతిష్ఠ



**హాజరైన ఆధ్యాత్మిక గురువు కాశికానంద్జీ మహారాజ్**

**అతిథులుగా మహేంద్ర గణపతి రావు షెల్కే పాటిల్, సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్**

**పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**

**భారీగా తరలివచ్చిన సాయి భక్తులు**

మల్హార్, జూలై 27 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో శిఖర కలశ ప్రతిష్ఠాపనోత్సవాలు ఆదివారం అత్యంత వైభవోపే తంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి షిర్డీ నుండి వచ్చిన ఆధ్యా త్మిక గురువు పరమహంస శ్రీశ్రీ 1008 మహామండలేశ్వర్ స్వామి కాశికానంద్జీ మహారాజ్ ఆధ్వర్యంలో శిఖర కలశ ప్రతి ష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. అనంతరం ఆలయంలో ఆ సాయి నాథుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ మాజీ సభ్యులు శ్రీ మహేంద్ర గణపతి రావు షెల్కే పాటిల్, శ్రీమతి సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్ పాల్గొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. షిర్డీ నుండి తొలిసారి ఎడ్లపల్లి గ్రామానికి వచ్చిన ఆధ్యాత్మిక గురువు పరమహంస శ్రీశ్రీ 1008 మహామండలేశ్వర్ స్వామి కాశికానంద్జీ మహారాజ్ కి, శ్రీ మహేంద్ర గణపతి రావు షెల్కే పాటిల్, శ్రీమతి సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్ కు ఎడ్లపల్లి గ్రామస్తులు, సాయి భక్తులు పూర్ణకుంభంతో, పూలు చల్లుతూ, భాజాభజంత్రీలతో ఘనస్వాగతం పలికారు. సాయిబాబా ఆలయం ఆవరణలో హోమం, కలశ పూజ వంటి పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. సాయి సన్నిధికి విచ్చేసిన భక్తులు శిఖరానికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవం సాయి నామస్మరణతో



ఎడ్లపల్లి గ్రామం మార్మోగింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి షిర్డీ సాయిబాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ, అన్న ప్రసాదాలను వితరణ చేశారు.





# ఏజెన్సీ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## మేడారం వచ్చే వాహనదారులకు అందుబాటులో పెట్రోల్ బంక్ ప్రారంభించిన పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



తాడ్వాయి జులై 27మేజర్ న్యూస్ సూర్య : మేడారం వచ్చే వాహనదారులకు ఇబ్బంది లేకుండా అందుబాటులో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం శుభపరిణామం అని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి త్రీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.ఆదివారం మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీలో స్థూపం క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన కాకా సారయ్య ,శ్రీ సమ్మక్క సారలమ్మ కోమలి ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా హాజరై బంక్ యజామని సారలమ్మ పూజారి కాకా సారయ్య ,బంక్ మేనేజర్ శ్రీధర్ కిరణ్ ఆద్వర్యంలో మంత్రీ సీతక్క రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నిత్యం వాహనదారులకు అందుబాటులో ఉంటుందని రోజు రోజుకు భక్తులు మేడారం వస్తున్నందున ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయడం శుభ పరిమాణం అని బంకు యజమానిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూఏజెన్సీ గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని ఆమె కొనియాడారు. ఆమె చేతుల మీదుగా వాహనదారులకు పెట్రోల్, డీజిల్ పోశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,గ్రంథాలయ చైర్మన్ బాణోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు బోల్లు రమేష్ కుమార్ ముదిరాజ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్,తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,మాజీ సర్పంచ్లు ఇర్ప సునీల్ ,మంకిడి నరసింహ స్వామీ,అశ్విని సూర్య నారాయణ,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్ , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు , బీసీ సెల్ మండల అధ్యక్షులు యాశాడపు మల్లయ్య, యూత్ నాయకులు బోళ్ళ నాగేంద్ర,మేడారం యూత్ అధ్యక్షులు రానా రమేష్ , యూత్ నాయకులు దుబాసీ సుధాకర్,చర్ప నేతాజీ, బొల్లు నాగేంద్ర బాబు,చర్ప వీరమోహన్ రావు,మాజీ ప్రజాప్రతినిధులుగ్రామ కమిటీ అధ్యక్షులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాపం అని ఓటు వేస్తే ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు



**శిలాఫలకాలపై ఎమ్మెల్యే ఫోటో చూసి**
**కాంగ్రెస్ కార్యకర్తలే నవ్వుకుంటున్నారు**
**గోరీ ల పై ఉండే ఫోటో శిలాఫలకంపై ఉంటుంది**
**అన్ని పదవులు అనుభవించిన వారే పార్టీ మారారు**
**ఓడిపోగానే పని అయిపోయిందని అనుకున్నారు**
**నమ్ముకున్న వారికోసం అంకితభావంతో పనిచేస్తాం**
**మాకు వ్యాపారాలు లేవు**
**24 గంటలు భూపాలపల్లి లో ఉండి ప్రజలకు సేవ చేస్తాం**
**కాంగ్రెస్ నాయకులు ఇసుక దందాలో మునిగి తేలుతున్నారు**
**ముఖ్య కార్యకర్తల సమావేశంలో గండ్ర దంపతులు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూలై 27 మేజర్ న్యూస్:పాపం అని కాంగ్రెస్ కు ఓటు వేస్తే ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని శిలాఫలకాలపై ఎమ్మెల్యే ఫోటో చూసి కాంగ్రెస్ కార్యకర్తలే నవ్వుకుంటున్నారని గోరీ ల పై ఉండే ఫోటో శిలాఫలకంపై ఉంటుందని భూపాలపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ ఓడిపోగానే పని అయిపోయిందని తమతో పనులు చేయించుకుని పార్టీలో అన్ని పదవులు పొందిన వారే పార్టీ మారారని వారన్నారు. కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సర కాలం పాటు తాము మాట్లాడకుండా ఉన్నామని ప్రభుత్వం అన్ని రంగాల్లో విపలమై ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని అందుకే తాము ప్రజల పక్షాన మాట్లాడాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు విచ్చలవిడిగా ఇసుక దందా చేస్తున్నా ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామాల్లో తమ నాయకులు కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ కేసులు పెడుతున్నారని ఇప్పటికైనా పోలీసులు తమ వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. ప్రస్తుత భూపాలపల్లి ఎమ్మెల్యే పనితీరును సొంత కార్యకర్తలే అసహ్యించుకుంటున్నారని రాబోయే రోజుల్లో వారే ఆయనకు గుణపాఠం చెప్తారన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తలు ఐకమత్యంతో పని చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.





# కార్యకర్తలకు అపోహలు వద్దు

**భూపాలపల్లి నియోజకవర్గ బాధ్యతలు గండ్ర దంపతులకే**
**మధుసూదనాచారి సేవలు రాష్ట్రస్థాయిలో వినియోగించుకుంటాం**
**భూపాలపల్లికి గండ్ర వెంకటరమణారెడ్డి నాయకత్వమే ఉంటుంది**
**పార్టీ పటిష్టత కోసం అందరిని కలుపుకొని పోవాలి**
**భూపాలపల్లి నియోజకవర్గ బాధ్యతలపై క్లారిటీ ఇచ్చిన కేటీఆర్**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 27 మేజర్ న్యూస్:కార్యకర్తలకు అపోహలు వద్దని భూపాలపల్లి నియోజకవర్గ బాధ్యతలు గండ్ర దంపతులకేనని ఆదివారం భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు కార్యకర్తలకు క్లారిటీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల నుండి మధుసూదన చారి, గండ్ర వర్గం వేరువేరుగా పనిచేయడం వల్ల పార్టీకి నష్టం వాటిల్లిందని తిరిగి ఈ పరిస్థితి పునరావృతం కావొద్దని కార్యకర్తలకు సూచించారు మధుసూదనా చారి సేవలు రాష్ట్రస్థాయిలో వినియోగిం చుకుంటామని నియోజకవర్గ బాధ్యతలు మొత్తం గండ్ర దంపతులే చూసుకుంటారని కేటీఆర్ కార్యకర్తలకు సూచించారు. పార్టీ భవిష్యత్తే అందరికీ ముఖ్యమని ఎవరు బేషజాలకు పోకుండా అందరినీ కలుపుకొని పనిచేస్తూ పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని కేటీఆర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## బొగత జలపాతాలను సందర్శకుల భద్రత దృష్ట్యా తాత్కాలికంగా నిలుపుదల

**ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గరకు వెళ్ళవద్దు**
**పర్యాటకులు సహకరించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు, సూర్య ప్రతినిధి జులై 28 (మేజర్ న్యూస్): భారీ వర్షాల కారణంగా బొ గత జలపాతాలను సం దర్శకుల భద్రత దృష్ట్యా తాత్కాలికంగా నిలుపు దల చేయడం జరిగిం దని, ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరు వుల దగ్గరకు వెళ్ళవ ద్దనీ, పర్యాటకులు సహ కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివా రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఇతర జలపాతాలు, ప్రాంతాలు ముత్యందర జలపాతాలు, కొంగల జలపాతాలు, మామిడిలొద్ది జలపాతాలు, కృష్ణపురం తదితర జలపాతాలు కూడా పర్యాటకుల భద్రతా కారణాల దృష్ట్యా శాశ్వతంగా మూసివేయడం జరిగిందని, ఈ జలపాతాలను సందర్శించడానికి అనుమతి లేదని, ఈ సూచనలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించి, కేసు నమోదు చేయడం జరుగుతుందని, తిరిగి పై జలపాతాలను సందర్శించే తేదీలను తర్వాత ప్రకటిస్తామనీ ఆ ప్రకటనలో ఆయన తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్ 18004257109 ల్యాండ్ లైన్ నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని, ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## వ్యాపారం ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలి

**జివిబిఎల్ ఫౌండర్ చైర్మన్ మంచి రాజశేఖర్**



వరంగల్, జూలై 27, మేజర్ న్యూస్ సూర్య: వ్యాపారం ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండాలని జివిబిఎల్ ఫౌండర్ చైర్మన్ మంచి రాజశేఖర్ అన్నారు. ఆదివారం వరంగల్ పట్టణంలో వైశ్య బిజినెస్ లీడర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా జీవిబిఎల్ ఫౌండర్ చైర్మన్ మంచి రాజ శేఖర్ పాల్గొని మాట్లాడుతూ వ్యాపారం లో సేవతో పాటు ఇచ్చి పుచ్చుకునే ధోరణి ఉండాలని, సంప్రదాయ వ్యాపారాలను కొత్త పుంతలు తొక్కించాలని అన్నారు. వరంగల్ చాప్టర్ చైర్మన్ గా ఓలాం ప్రభు కిరణ్, వైస్ చైర్మన్ ఆపరేషన్స్ గా బొడ్ల రవీంద్ర నాథ్, వైస్ చైర్మన్ గౌరిశెట్టి ప్రభాకర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

# లైసెన్స్డ్ ల్యాండ్ సర్వేయర్ ల అర్హత, జిపిఓ పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్






జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జూలై 27, మేజర్ న్యూస్ సూర్య: స్థానిక ఏబీవీ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన జిపిఓ, లైసెన్స్డ్ ల్యాండ్ సర్వేయర్ ల అర్హత పరీక్ష విజయవంతంగా నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు . ఆదివారం పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష ల నిర్వహణ తీరును, హాజరు శాతాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు . మొత్తం అభ్యర్థులు 173 మంది కాగా అందులో లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షకు ఉదయం 170, మధ్యాహ్నం పరీక్షకు 167మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఏడి సర్వే లాండ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



కమలాపూర్ జూలై 27 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివా రం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందు తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోజువారీగా ఓపి ఎంత వస్తుందని ఇన్ పేషంట్ లు ఎంత మంది ఉన్నారని వైద్యులను అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అడ్మిట్ అయిన రోగుల వద్దకు వెళ్లి వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయని వైద్యులు సరిగా చూస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, మందుల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. ల్యాబ్ లో డెంగ్యూ, మలేరియా కిట్లు అందుబాటులో ఉండేలా ముందే ఇండెంట్ పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వరుణ్ మాధవ్, ఆర్ ఐ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి



ములుగు, సూర్యప్రతినిధి జులై 28 (మేజర్ న్యూస్): గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం కోసం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి. ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 27 మంది అభ్యర్థులకు గాను, 26 మంది హాజరయ్యారని, 01 మంది గైర్హాజరు అయినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు 80 మంది అభ్యర్థులకు గాను 71 మంది హాజరయ్యారని, 09 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. లైసెన్స్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సెకండ్ సెషన్ లో జరిగే ప్లాటింగ్ పరీక్షకు పరీక్షకు 80 మంది అభ్యర్థులకు గాను 71 మంది హాజరయ్యారని, 09 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించిన అదనపు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ. రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు



### కన్నాయిగూడెం ఎస్ఐ ఇనిగాల వెంకటేష్

కన్నాయిగూడెం, జులై 27(మేజర్ న్యూస్ సూర్య): మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో కన్నాయిగూడెం ఎస్ఐ ఇనిగాల వెంకటేష్ ఆధ్వర్యంలో గుట్టల గంగారం, తుపాకులగూడెం బ్యారేజి వద్ద పోలీసులు విస్తృతంగా తనిఖీ చేసారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చెస్తూ,అలాగే గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లా సరిహద్దు, అటవీ సమీప ప్రాంతాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి, మారుమూల గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని,ఈ నెల 28 నుండి ఆగస్టు3వ తారీఖు వరకు మావోయిస్టుల సంస్మరణ వారోత్సవాలు





జరుపుకుంటున్న నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా తనిఖీలను ముమ్మరం చేశారు. చత్తీస్గఢ్ నుండి కన్నాయిగూడెం వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేసి అనుమానాస్పద వ్యక్తులను విచారించి వదిలేశారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించామని ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# ఘనంగా నిర్వహించిన డివిజన్ స్థాయి ఫోటోగ్రాఫర్స్ ఆత్మీయ సమ్మేళనం

ఏటూరునాగారం. జులై 27. మేజర్ న్యూ స్. సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్. గార్డెన్స్ లో ఆదివారం రోజున ఏటూరునాగారం డివిజన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన ఫోటోగ్రాఫర్ల ఆత్మీయ సమ్మేళనలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రానికి చెందిన రెడిన్ డిజిప్రెస్ హనుమకొండ వారి సౌజన్యంతో ఫోటోగ్రఫీ వర్క్ షాప్ ను రెడిన్ డిజీ ప్రెస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వెడ్డింగ్ ఫోటోగ్రఫీ మరియు నూతన టెక్నాలజీ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు .హుస్సేన్ ఫ్యాకల్టీని ఇచ్చారు. మారుతున్న కాలాన్ని బట్టి బిజినెస్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులను ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గాజుల.సునీల్ కుమార్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో రెడిన్ డిజి ప్రెస్ వారి నూతన ఉత్పాదనలను వెడ్డింగ్ ఆల్బమ్స్,ఫోటో ఫ్రేమ్స్ డెమోను చూపించారు. మోడల్స్ పైన ఐశ్వర్య,రిషిత, శైలజల మీద ఫోటోగ్రాఫర్స్ కి తగు సూచనలు ఇస్తూ





ఫోటోగ్రాఫర్లకు మెలుకువలను నేర్పించారు. ఈ వర్క్ షాప్ లో ఫ్యూజీ కంపెనీవారు ఫ్యూజి కెమెరా ఫోటో షూట్ చేయడం జరిగింది. శివ జ్యోతి ఎలక్ట్రానిక్స్ వరంగల్ వారు కార్యక్రమం గురించి సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ముందుగా ఫోటోగ్రఫ పితామహులు, లూయిస్ మండే డాగురె చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఎస్. కే. హుస్సేన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎల్ జయ మాధురి ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగాదె లింగమూర్తి కార్యనిర్వాక అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెరుమళ్ల దయాకర్,ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్,గుంటుక రమేష్, కందికొండ శ్యామ్,సహాయ కార్యదర్శి అక్కపల్లిరాజేష్,ఏటూరునాగారం మండల అధ్యక్షుడు చిదురాల వాసుదేవ్,ప్రధాన కార్యదర్శి బట్టు గోపి,కోశాధికారి లోటపెటల.సర్వేశ్వరరావు మరియుఏటూరునా గారం ,మంగపేట, గోవిందరావుపేట, తాడ్వాయి ,కన్నాయిగూడెం, వాజేడు- వెంకటాపురం మండలాలకు చెందిన మండలాల పి ఎస్ టి లు మరియు 200 మంది ఫొటో మరియు వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి పరామర్శించిన మంత్రి



తాడ్వాయి జూలై 27మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అరెం లచ్చుపటేల్ తల్లి అరెం ఎల్లక్క ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి అరెం ఎల్లక్క చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి సీతక్క,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య ఆదివారం వేరువేరుగా పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ఎటునారం బ్లాక్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న,తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు, డైరెక్టర్ సిద్ది రెడ్డి ,జగన్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్,మాజీ సర్పంచులు ఇర్ప సునీల్ ,మంకిడి నరసింహా స్వామీ,అశ్విని సూర్య నారాయణ,గోవిందరావు పేట మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి,మండల నాయకులు దాసరి శివానంద్,మంకిడి ప్రశాంత్,యువజన నాయకులు నేపాల్ రావు,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మరణం దూరం చేసినా... మిత్రుల మద్దతు మాత్రం దగ్గరే

### స్నేహితుని కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

కొత్తపల్లిగోరి (రేగొండ), జూలై 27, మేజర్ న్యూస్ (సూర్య) : స్నేహం అంటే కేవలం ఒక బంధం కాదు అవసరంలో అండగా నిలిచే విలువైన అనుబంధం. ఈ మాటకు అర్థాన్ని కళ్లకు కట్టినట్లుగా చాటిచెప్పారు కొత్తపల్లిగోరి మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన రాయినేని రాజుతో కలిసి చదువుకున్న 2000-01 పదవ తరగతి పూర్వ విద్యార్థులు. ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన రాజు కుటుంబాన్ని ఆదుకోవడానికి, అదే బ్యాచ్కు చెందిన స్నేహితులు ముందుకొచ్చారు. మృతుని దశదినకర్మ సందర్భంగా ఆదివారం రోజున వారు రూ.3 లక్షల నగదును రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం లేదు. మేమంతా కలిసి పెరిగాం, నవ్వుకున్నాం. ఇప్పుడు అతడు మన మధ్య లేకపోవడం బాధాకరం. కానీ అతడి కుటుంబానికి మేము ఎల్లవేళలా అండగా ఉంటాం అంటూ భావోద్వేగంగా చెప్పారు. భౌతికంగా రాజు మన మధ్య లేనప్పటికీ, అతని మృదుస్వభావం, మిత్రులపై చూపిన ప్రేమ



ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. స్నేహం జీవితాంతం కొనసాగే బంధమని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రా నరేష్, లక్ష్మా రెడ్డి, వక్కల వెంకటేష్, లక్ష్మణ్ రావు, రాకేష్, కిషోర్, రాంబాబు, గోపి, వక్కల రమేష్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

# రజకుల అభివృద్ధికై మేధావులు కృషి చేయాలి



హసన్ పర్తి, జులై 27, మేజర్ న్యూస్ (సూర్య): రజకుల సాంఘిక, రాజకీయ అభివృద్ధికై సమాజంలో ఉన్న మేధావులైన రజకులు కృషి చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రజక అభివృద్ధి సంఘం సభ్యులు చిట్యాల బిక్షపతి కోరాడు. ఆదివారం హసన్పర్తి ఆదర్శ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో పదవి విరమణ చేసిన రజక సభ్యులకు, భద్రకాళి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నికైన రజకుల సోదరులకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ.. రజకులు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అందుకు మేధావులైన రజకులు వారికి తోడ్పాటు అందించాలని కోరాడు. ప్రభుత్వ రంగ సంస్థల్లో 30 ఏళ్ల పాటు విధులు నిర్వహించి సమాజానికి సేవ చేసిన రజకులు పదవి విరమణ పొందిన తర్వాత రజకుల అభివృద్ధికై వారి సమయాన్ని కేటాయించాలని ఆయన కోరారు. రజకులు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో రాజకీయంగా పోటీలో ఉండాలని వారికి గ్రామంలో ఉన్న రజకులు ఒక తాటిపైకి వచ్చి తోడ్పాటు అందించాలని కోరాడు. ఆదర్శ రజక సహకార సంఘం హసన్ పర్తి సంఘం అధ్యక్షుడు గోపరాజు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ఉన్న రజకులు ఐకమత్యంతో పార్టీలకతీతంగా పనిచేసే రజకులను ప్రోత్సహించాలన్నారు. రాజకీయ పార్టీలు సైతం జనాభా ప్రాతిపదికన రజకులకు సరైన అవకాశాలను కల్పించాలని ఉదయ్ సూచించాడు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగం చేసి విరమణ పొందిన ఎలుకరాజు సాంబయ్య, గోపరాజు కుమారస్వామి, గోపరాజు సారయ్య, గోపరాజు సుధాకర్ లతోపాటు భద్రకాళి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులైన పాలడుగుల ఆంజనేయులు, ఓరుగంటి పూర్ణచందర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రజక సహకార సంఘం సభ్యులైన గుడికందుల కుమారస్వామి, ఎలుక రాజు కుమారస్వామి, తంగళ్ళపల్లి సారయ్య, గోపరాజు కనక స్వామి, ఎలుకరాజు సదానందం, తంగళ్ళపల్లి సాంబమూర్తి, గుడికందుల సురేష్, గోపరాజు యాదగిరి , గుడికందుల కనుక స్వామి(బ్యాంక్) తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు కలిసిన కాటారం మార్కెట్ కమిటీ పాలకవర్గం




కాటారం ,జూలై 27, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్రానికి పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును నూతనంగా ఎన్నికైన కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, వైస్ చైర్మన్ చిన్నాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్ల బృందం హైదరాబాదులో కలసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు, ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని నూతన కమిటీని ఆదేశించారు తమ పట్ల నమ్మకంతో పదవులు కేటాయించిన మంత్రివర్యులకు నూతన పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు ఏఎంసీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ చిన్నాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు రామగుండం శ్రీనివాస్, రమేష్, మంత్రికి శాలువాతో సత్కరించారు.

## బాధిత కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ఆర్థిక సాయం



స్టేషన్ ఘనపూర్, జులై 27,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో మావురపు ఎల్లమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5000-రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, పండుగ కనకయ్య, పర్శ రాజు, చాడ కొమురయ్య , వేల్పుల ఐలయ్య, పాలకుర్తి నాగరాజు,తాటికొండ సంపత్ ,బలిజ రాజు ,దామెర శ్రీను,బొల్లం నాగరాజు ,మేకల అనిల్ ,పులి రవి, కాసర్ల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం



కన్నాయిగూడెం, జులై 27(మేజర్ న్యూస్ సూర్య): నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కన్నాయిగూడెం విద్యుత్ ఏఈ స్వామి ఆదివారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఏటూరునాగారం నుండి కన్నాయిగూడెం వచ్చే 33కేవీ లైన్ లో మరమ్మత్తులు ఉన్నందున సోమవారం మరియు మంగళవారం రోజుల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మరియు భోజన విరామం తరువాత మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రైతులు మిర్చి నారు మడులకి సరిపడు నీళ్లు అందుబాటులో ఉంచుకోగలరని తెలిపారు.

# భూభారతి దరఖాస్తులను పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి

హసన్ పర్తి, జూలై 27, మేజర్ న్యూస్ సూర్య: భూభారతి దరఖాస్తులను ఆన్లైన్ చేసిన తర్వాత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం హసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఆన్లైన్ చేసిన భూభారతి దరఖాస్తులను గురించి స్థానిక తహసిల్దార్ చల్లా ప్రసాద్ ను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులు ఆన్లైన్ పూర్తయిన వెంటనే సంబంధిత రైతులకు నోటీసులు అందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చల్లా ప్రసాద్, నాయబ్ తహసిల్దార్ రహీం పాషా, అధికారులు పాల్గొన్నారు.





### గురుకుల విద్యాలయం సందర్శన

హసన్పర్తి ఎర్రగట్టు గుట్ట సమీపంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. పలు తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. వంట గదిని తనిఖీ చేసి విద్యార్థినులకు వండుతున్న భోజన పదార్థాలను పరిశీలించారు. స్టోర్ రూమ్ లోని బియ్యం తదితర వస్తువులను తనిఖీ చేశారు.

### పరీక్షా కేంద్రం సందర్శన

హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రామ పాలన అధికారులు, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి వాటి వివరాలను అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.





# బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

కాటారం, జూలై 27, మేజర్ సూర్య న్యూస్: కాటారం బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని యూత్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు మెప్పుకోసం స్థానిక నాయకుల ఆరాటపడుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదినం రోజు ఓ కార్యక్రమాన్ని తీసుకొని పేద కుటుంబానికి సహాయం చేయడం బాగానే ఉంది కానీ పుట్ట మధు ఏ కార్యక్రమం చేపట్టిన మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు లను విమర్శించడానికి ఒక వేదికగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ఆ వేదిక కోసం మీ నాయకుడు ఎంతగా దిగజారుతున్నాడో మంథని నియోజకవర్గ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, ప్రతిరోజు మా నాయకుల పేరు తీయనిదే మీ నాయకునికి పూట గడవదని,అలాంటి నాయకూని దగ్గర మీరు మీ ఉనికి కాపాడుకునేందుకు శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మీ పార్టీ మేనిఫెస్టోలో ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కారు, గెలిచిన అనంతరం వాటి ఊసే లేకుండా కమిషన్లు వచ్చే ప్రాజెక్టుల మీద దృష్టి సాధించారని ఆనాడు మీరు ఇస్తానన్న భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఆ దళిత కుటుంబానికి ఇస్తే ఈరోజు వారు ఎవరి సహాయానికి చేయి చాపేవారు కాదని ప్రభుత్వంలో ఉండి ఏం చేయక మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని చూసి తను రాజకీయ సన్యాసం తీసుకోక తప్పదని మతి భ్రమించి ఏ వేదిక దొరికిన అక్కడ మా నాయకుడి మీద సంస్కారహీనంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని, మా నాయకుడు చేసినవన్నీ చెప్పుకుంటూ పోతే ఒక రోజు చాలదు మేము ఒక చేతితో సహాయం చేస్తే రెండో చేతికి తెలియకుండా చేస్తాం మీ నాయకుడు పదిమందితో కలిసి ఒకరికి సాయం చేసి వంద మందికి చేసినట్టు ప్రచారం చేసుకునే చరిత్ర మీది, మరోసారి మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు, మా కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీటూరి అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగజాల అశోక్ కుమార్, చీమల రాజు, మంత్రి నరేష్, పశుల మొగిలి, రాజ్ కుమార్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయా



వరి నాటు వేసే కూలీలతో మంత్రి సీతక్క ఆత్మీయ పలకరింపు

బురద పొలం లోకి దిగి కూలీల యోగక్షేమాలు తెలుసుకున్న సీతక్క

రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై ఆరా

వర్షం నుంచి రక్షణకై కూలీలకు కవర్ల పంపిణీ

ములుగు, సూర్యప్రతినిధి జూలై 27 (మేజర్ న్యూస్) : జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో హాజరై తిరుగు ప్రయాణంలో ఉన్న మంత్రి సీతక్క ఎదురుగా వరి పొలంలో నాట్లు వేస్తున్న కూలీలతో కాసేపు ముచ్చటించారు. బురద పొలంలోకి దిగి మరి కూలీల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు అందుతున్నాయా అంటూ ఆరా తీశారు. మరో రెండు మూడు రోజుల్లో రేషన్ కార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వర్షం నుండి వరి నాట్లు వేసే కూలీలకు రక్షణగా ఉండాలని ప్రత్యేకంగా ప్లాస్టిక్ కవర్లను నాట్లు వేసే కూలీలకు అందజేశారు. దీంతో కూలీలు హర్షం వ్యక్తం చేశారు. బురద పొలంలోకి దిగి మంత్రి సీతక్క తమని ఆత్మీయంగా పలకరించడం సీతక్క గొప్ప మనసుకు నిదర్శమని వారు తెలిపారు. మంత్రి సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.





## ఆదివాసీ మారణ హోమాన్ని నిలిపివేయాలి: ఆదివాసి నాయకులు

కాటారం, జూలై 27, మేజర్ సూర్య న్యూస్: ఆదివాసి మరణ హోమాన్ని నిలిపివేయాలని ఆదివాసి నాయకులు అన్నారు. ఆదివారం ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో మధ్య భారతంలో ఆపరేషన్ కగార్ తో సాగుతున్న ఆదివాసుల హననానికి వ్యతిరేకంగా కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప కల్యాణ మండపంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నక్క నారాయణ రావు మాట్లాడుతూ 1996 పేసా చట్టం, 2006 అడవి హక్కుల చట్టాన్ని అమలు పరచకుండ నరమేధాన్ని కొనసాగిస్తూ ఆదివాసీల ఉద్యమాలకు నిశ్శబ్దం చేసి వనరులను కార్పొరేట్ లకు అందించడానికి చేస్తున్న మోడీ, అమిత్ షా చేస్తూన్న ఆర్థిక విధానాలను ఖండించారు. గత పదిహేను నెలల కాలంలో 600 మంది అమాయక ప్రజలను బూటకపు ఎన్ కౌంటర్ పేరిట చంపారని ఆరోపించారు. ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ ఆదివాసీ అడవి ప్రాంతంలో సైన్యాన్ని దింపడం కోసం, వనరులను రవాణా చేయడం కోసం  రోడ్డును నిర్మించి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.ఇది ఆదివాసీలా అభివృద్ధి కి ఎలాంటి ఉపయోగం లేదని కనీసం వారికీ సైకిల్ లు కూడా లేవని అన్నారు. అంతే కాకా భేటీ బచావో భేటీ పడావో అని నినాదం ఇస్తూ అడవిలో ఆడబిడ్డలను చంపుతున్నారని అన్నారు.మావోయిస్టు పార్టీ తో తప్పనిసరిగా చర్చలు జరిపి ఉద్యమ కారుల, ఆదివాసుల జీవించే హక్కులను కాపాడాలని, అంతేకాకుండా మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటించినందున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శాంతి చర్చలు జరిపి ఆదివాసుల జీవించే హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ నాగ భూషణం, పిడిఎం రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి,సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్. వేదిక కో కన్వీనర్ మర్వాడీ సుదర్శన్,వరంగల్ సిఎల్సి కార్యదర్శి సారంగపాణి,బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు ఐతే బాపు, బాలసాని రాజయ్యా, గుమ్మడి కొమురయ్యా, రామిల్ల బాపు టి.రత్నకుమార్, తాళ్లపల్లి లక్ష్మణ్, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకరి మల్లేష్,గడ్డం లక్ష్మణ్,ఎరుకల రాజన్న, పొన్నం రాజమల్లయ్య,నారా వినోద్,  దుర్గం నగేష్, రైతు కూలి, స్వామి సంఘం నాయకులు ఎల్. భీమన్నా, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతక్క,మంచిర్యాల జిల్లా కార్యదర్శి జైపాల్ సింగ్. యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు. తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మానికి వ్యతిరేకంగా చేసే చిట్యాల శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి

### -బీజేపీ మాజీ మండల అధ్యక్షులు వీరన్ కుమార్

మంగపేట, జులై 27, సూర్య (మేజర్ న్యూస్):సనాతన ధర్మానికి వ్యతిరేకంగా చేసే చిట్యాల శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని బీజేపీ మాజీ మండల అధ్యక్షులు వీరన్ కుమార్ డిమాండ్ చేశారు. మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి గుడి (రెండవ యాదగిరిగుట్ట) అని పిలవబడే పుణ్యక్షేత్రానికి పోయే కమాన్ (ఆర్చి) వద్ద సాయిబాబా గుడిని నూతనముగా నిర్మించే క్రమంలో ఆ సమీప గ్రామ కాలనీ వాసుల సహాయ సహకారాలతో, విరాళాలతో అక్కడున్న యువత నూతన నిర్మాణంలో కమిటీ సభ్యులుగా ఎనిమిది మందితో కూడిన కమిటీ వేసుకున్నారని, ఈ కమిటీలో చిట్యాల శ్రీనివాస్ ని చైర్మన్ గా నియమించుకొని గుడిని స్థాపించగా,  ప్రతి రోజు ఉదయం సాయంత్రం నిత్యము పూజ చేయడానికి ఒక వైష్ణవ సామాజిక వర్గానికి సంబంధించి వేద శాస్త్రం చదివిన బ్రాహ్మణ అయ్యగారిని నిమించినట్టు తెలిపారు. ఈ క్రమంలో నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన చిట్యాల శ్రీనివాస్ గుడిని నిర్మించే సమయంలో కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో 'సాయిబాబాని'' వేద పండితుల సమక్షంలో ప్రతిష్టించిన గుడికి ఈ మధ్యకాలంలో కమిటీ సభ్యులను ఎటువంటి కారణాలు లేకుండా తొలగించి శ్రీనివాస్ కు ఇష్టమైన మరో అజ్ఞాతవాసులను  జత చేసుకొనడం జరిగిందని తెలిపారు. గుడికి స్థలము, విగ్రహం ఇచ్చిన దాతలకు ఫోన్ చేసి ధూప,దీప,నైవేద్యాలకు ఆర్థిక సాయం సరిపోడం లేదని లేని పోనీ మాటలు చెప్పి నమ్మించి ఈ మధ్యకాలంలో ఐదు లక్షల రూపాయలు తాను ఒక్కడే నియంతలాగా ఆలయ కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా తన పేరు మీద ఉన్న సొంత అకౌంట్లో వేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ విషయం తెలిసిన గ్రామ కాలనీ వాసులు కమిటీ సభ్యులను ఏ కారణం లేకుండా తొలగించడం ఏమిటి మరియు గుడిని స్థాపించినప్పటి నుంచి అప్పుడున్న కమిటీతో నియమింపబడ్డ బ్రాహ్మణుడిని అడగగా నన్ను ప్రతిరోజు ఏదో ఒక వంకతో ఒత్తిడికి లోను చేసి నాకు నేనే వెళ్లిపోయేలాగా క్రియేట్ చేయడం జరిగిందని అన్నారు. జరిగే విషయాలన్ని కూడా గుడికి వచ్చిన భక్తులు మరియు గ్రామ కాలనీ వాసులు ఒకరోజు రెండు రోజులు చూసి అయ్యగారు గుడికి రావడం లేదని అనడంతో, చిట్యాల శ్రీనివాస్ సమయపాలన లేకుండా గుడికి వచ్చి దీపం పెట్టడం, పూజ చేయడం జరుగుతుందని అన్నారు. అయ్యగారు చేయవలసిన పూజ కార్యక్రమాలు నువ్వు చేస్తున్నావని,  భక్తులు మరియు గ్రామ కాలనీ వాసులు  శ్రీనివాస్ నీ అడుగగా  అయ్యగారు ఇక్కడ నేను పని చేయనని వెళ్లి పోయారని అందుకే నేను చేస్తున్నానని అసంతృప్తిని కలిగించే విధంగా సమాధానాలు చెప్తున్నారని తెలిపారు. నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పూజ చేయడం ఏమిటని, మల్లూరు గ్రామ ప్రజలు మరియు గుడికి వచ్చే భక్తులు గుసగుసలాడుతున్నారని అన్నారు. ఇది ఇలాగనే కొనసాగితే మాత్రం...! మా ఊరుకు, గ్రామ ప్రజలకు అరిష్టమని పంటా, పాయిదలు, ఆయుర్య ఆరోగ్యంగా గ్రామ ప్రజలు సుభిక్షంగా, సంపూర్ణంగా సంతోషంగా జీవనం సాగించలేమని కొందరు బ్రాహ్మణులు ఆయా సందర్భాలలో గ్రామ కాలనీ వాసులకు చెప్పగా ప్రజలు అంతర్మధనం పడుతూ..... ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. మండలంలోని బిజెపి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ వంటి హిందూ సనాతన ధర్మానికి విరుద్ధంగా జరుగుతుందని సంబంధిత అనుబంధ సంస్థలకు విన్నవించుకోవడం జరిగిందని అన్నారు. బిజెపి మండల శాఖ ఆర్ఎస్ఎస్ సంస్థకు ఇక్కడ జరిగిన విషయాలన్నీ కూలంకుషంగా నివేదికను సంబంధిత అనుబంధ సంస్థలన్నీటికి సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ వృత్తాంతాన్ని  భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తునదని. దీనిపై సనాతన ధర్మానికి వ్యతిరేకంగా చేసే చిట్యాల శ్రీనివాస్ దుష్ట చర్యలపై తగు చర్యలు తీసుకొని మన హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మరియు గ్రామ కాలనీ వాసులు జెట్టి ప్రసాద్, సతీష్ నాగేంద్రబాబు, శోభన్, రఘు, సాయి, నాగరాజు, రాంబాబు, రుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి సంజీవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్..



**కేసముద్రం, జూలై 27:**
కేసముద్రం మండలం, కాట్రపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి సంజీవరెడ్డి ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి మృతుని భార్య సుజాత, కుమారుడు శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంజీవరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతు డిని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ తో పాటు ఎర్రం శెట్టి అశోక్, మునికుంట్ల కన్నయ్య, ఎదరబోయిన సూరయ్య, కొండపల్లి రాకేష్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్, పుల్ల కరుణాకర్, శీలం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బండారు బ్రదర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.13 వేల ఆర్థిక చేయూత..



**కేసముద్రం, జూలై 27:**
కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బండారు శ్రీనివాస్ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా బండారు బ్రదర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బీబీడబ్ల్యూఏ) ఆధ్వర్యంలో రూ.13 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సహాయాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు బండారు శివ శంకర్ చేతుల మీదుగా ఉప్పరపల్లిలో ఆదివారం చెక్కును శ్రీనివాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్, కోశాధికారి బండారు వెంకటేశ్వర్లు, రమేష్, సతీష్, వెంకన్న, బుచ్చిరాములు, బ్రహ్మం, అనీల్, సారంగపాణి, కుమారస్వామి, గోపినాథ్, జగన్, గోవర్ధన్, చరణ్, శ్రవణ్, రాజ్ కుమార్, సంతోష్, తరుణ్, భువనేష్ పాల్గొన్నారు.

## ఏఎస్ఐ సదయ్యను ఘనంగా సత్కరించిన మానుకోట రూరల్ సీఐ సర్వయ్య...

**కేసముద్రం జూలై 27:**
కేసముద్రం పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్.సదయ్య ఇటీవల ఏఎస్ఐ గా పదోన్నతి పొందాడు. ఈ క్రమంలో ఆదివారం మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య కేసముద్రం పోలీస్ స్టేషన్ లో సదయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.



# ఆగస్టు 10న ముత్యాలమ్మ తల్లి బోనాలు..



**కేసముద్రం, జూలై 27:**
కేసముద్రం స్టేషన్ లో ఆగస్టు10న ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించనున్నట్లు.. బొడ్రాయి ముత్యాలమ్మ గుడి ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు జాటోత్ హరిష్ నాయక్ తెలిపారు. స్థానిక లక్ష్మీ సాయి గార్డెన్లో ఆదివారం మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలతో బోనాల పండుగ నిర్వహణకు జాటోత్ హరీష్ నాయక్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో కొన్నేళ్లుగా శ్రావణ మాసంలో ఆనవాయితీగా వస్తున్న ముత్యాలమ్మ బోనాల పండుగను పండితుల సూచనలతో ఆగస్టు 10న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్స వాలకు గ్రామంలోని అన్ని వర్గాలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ లు కన్న యాకయ్య, అల్లం రమనాగేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ గుగులోత్ సునీత వీరు నాయక్, ఆగే వెంకన్న, రోడ్డు ట్రాన్స్పోర్ట్ అథారిటీ జిల్లా సభ్యులు రావుల మురళి, ఏఎంసీ డైరెక్టర్లు చిదురాల వసంతరావు, వోలం రమేష్, వోలం శ్రీనివాస్, భూమాటి పురుషోత్తం, ముత్యాల శివకుమార్, చిలువేరు సమ్మయ్య గౌడ్, ముల్క మురళి, పోలేపల్లి నాగరాజు, తరాల వీరేష్, పోలేపల్లి యాకుబ్ రెడ్డి, బచ్చు పరమేశ్వర్, బిర్రు వెంకన్న, మహమ్మద్ రఫీ, తాజుద్దీన్, గుల్లపెల్లి రాజేష్, గొట్టం సుభాష్, లక్ష్మీ నారాయణ, తరాల సుధాకర్, బోడ విక్కీ, బానోత్ దేవేందర్, గుగులోత్ బద్రు, మాలోత్ శ్రీను, తరాల వెంకన్న, డోజర్ వెంకన్న, పరాంకుశం అన్నపూర్ణ శ్రీహరి, శ్రీరాములు, రేవంత్, రవీంద్ర చారి, జలంధర్, జల్లంపల్లి సుధాకర్, శ్రీను, భీమా, రమేష్, విజయ్, లింగాల రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు బీహార్ తరహాలో పెన్షన్ ఇవ్వాలి..

## సీనియర్ జర్నలిస్ట్ వాసుదేవ



**నెల్లికుదురుజులై,27 మేజర్ న్యూస్ (సూర్య)**
వర్కింగ్ జర్నలిస్టులందరికీ బీహార్ తరహాలో పెన్షన్లు ఇవ్వాలని సీనియర్ జర్నలిస్ట్ పంజాల వాసుదేవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అయన మాట్లాడుతూబీహార్ సి.ఎం నితీష్ కుమార్ జర్నలిస్టులకు గతం నుంచి ఇచ్చిన 6 వేల పెన్షన్ కు మరో 10 వేలు పెంచి నెల నెల రూ.15వేల చొప్పున ఒక్కో విలేఖరికి ఇవ్వడం హర్షనీయమన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టు వృత్తి పట్ల ఆసక్తితో ఎన్ని అవాంతరాలు ఎదురైనా జర్నలిస్ట్ గా కొనసాగుతున్నారని, ఈ క్రమంలో ఎంతోమంది ఒత్తిడిలకు గురై ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా ఉంటూ ప్రజా చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం వేతనాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ కనీసం పెన్షన్ అయినా మంజూరు చేయాలని కోరారు. ఇందుకోసం ప్రెస్ అకాడమీ చొరవ చూపాలన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టు సంఘాలన్నీ బేషజాలకు పోకుండా ఏకమై ప్రభుత్వాన్ని ఒప్పించి జర్నలిస్టులకు ఊరట కలిగించాలన్నారు. ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు.

## పలు పార్టీ కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి జూలై 27 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి మండల కేంద్రంలోని బమ్మెర గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, మాజీ గ్రామ రైతు కో-ఆర్డినేటర్థార శంకరయ్య తల్లి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. అదేవిదంగా మండలంలోని కోతుల బాధ గ్రామానికి చెందిన బి.ఆర్.యస్ సీనియర్ కార్యకర్త ఎండీ లాలు మరణించిన విషయం తెలుసుకొని వారి బౌతిక దేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. వావిలాల గ్రామానికి చెందిన బి.ఆర్.యస్ నాయకులు శీలా సోమయ్య, పాము సునీత, ముస్కు మల్లారెడ్డి, పెండ్లి సత్తమ్మ లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓదార్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, జరుపుల బాలునాయక్, కొల నారాయణ, బత్తిని గోపాల్, మహేందర్ నాయక్, జోగు గోపి, వెంకట్ నాయక్, సురేష్ నాయక్ ఉన్నారు.



## ఆరోగ్య రక్షణకు వాకింగ్, జాగింగ్,

# జిమ్, యోగా ఎంతో మేలు

**యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ వ్యాయామం తప్పనిసరి**

**జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం**

**పాలకుర్తిలో జిమ్ సెంటర్ ను ప్రారంభించిన జనగామ డిసిపి రాజా మహేంద్ర నాయక్**



**పాలకుర్తి జూలై 27 మేజర్ న్యూస్ (సూర్య)**

బాధ్యత మరిచి పోయి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని చేడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉక్కులాంటి యువతరం తయారు కావాలని జనగామ డిసిపి రాజా మహేంద్ర నాయక్ అన్నారు. ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నర సింహస్వామి ఆలయం స్వాగత తోరణం ఎదురుగా వ్యాయామ శిక్షకుడు, పాలకుర్తి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి ఏర్పాటు చేసిన "ఛం జిమ్" సెంటర్ డీసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ పక్కదారి పడుతున్నా యువతరం కోసం పాలకుర్తిలో మొదటి సారిగా వ్యాయామ సెంటర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పిల్లలు, పెద్దలు, వృద్ధులు, పురుషులు, స్త్రీలు, ధనికులు, సాధారణ, మధ్యతరగతి కుటుంబాలు అనే బేధాలు లేకుండా వారికున్న అనుకూలతను బట్టి వ్యాయామ సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణకు చికిత్స, మందుల వాడకానికే పరిమితం కాకుండా వాకింగ్, జాగింగ్‌తో పాటు జిమ్, యోగా లాంటి సాధనాలు ఉపయోగించుకోవాలన్నారు. చిన్నారులు ఎదుగుతున్న కొద్దీ వారి దేహానికి, బుద్ధి వికాసానికి కావాల్సినంత పౌష్టికాహారాన్ని అందించాలని వారి సామర్థ్యాన్ని బట్టి శారీరక శ్రమకు సమయాన్ని కేటాయించేలా రోజు ఆటలు, వ్యాయామాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు సూచించారు. కుర్రకారు సిక్స్‌ప్యాక్, ఫర్ ఫెక్టు బాడీలతో వెర్రితిత్తించాలనే ఆసక్తితో జిమ్‌లు, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీస్తున్నారని తప్పకుండా నిపుణుల సూచనలు పాటించాలన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ జానకి రాం రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, పాలకుర్తి ప్రెస్ క్లబ్ బృందం ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.



## తెలంగాణమత్స్యకారుల,మత్స్య కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడిగా తరాల చంద్రబాబు



### ప్రధాన కార్యదర్శిగా మునిగెల రమేష్ ఏకగ్రీవ ఎన్నిక

**పాలకుర్తి జూలై 27 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండల కేంద్రంలో శనివారం జరిగిన తెలంగాణ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం జనగామ జిల్లా మూడవ మహాసభల్లో జిల్లా కమిటీని మహాసభ ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ తెలిపారు. 25 మందితో జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు.జిల్లా గౌరవ అధ్యక్షుడి గా పంపర మల్లేశం,జిల్లా అధ్యక్షులుగా తరాల చంద్రబాబు, జిల్లాప్రధాన కార్యదర్శిగా మునిగెల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులుగా వడపల్లి రాజు,చొప్పరి బిక్షపతి,కూరాకుల శ్రీనివాస్,కాటా కృష్ణ సహాయ కార్యదర్శులుగా నాయిని రామస్వామి,పిట్టల స్వరూప,దండు కుమార్,కండ్లకొల్ల కిషన్,దుస్సరి నాగరాజు జిల్లా కోశాధికారిగా లింగనబోయిన రాజు జిల్లా కమిటీ సభ్యులుగా గోనెల వెంకన్న,చింతల శ్రీనివాస్,ఉదరి కవిత,అన్నెపు రమేష్,నీరటి సోమయ్య,బండి సంజీవులు,బోళ్ల రాఘవులు మరియు ఆరుగురు కో ఆప్షన్ సభ్యులతో ఏకగ్రీవంగా మహాసభ కమిటీని ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షుడు చంద్రబాబు,ప్రధాన కార్యదర్శి మునిగాల రమేష్ లతో కలిసి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ మహాసభ పలు తీర్మానాలకు ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు గోనెల వెంకన్న,చింతల శ్రీనివాస్,ఉదరి కవిత,అన్నెపు రమేష్,నీరటి సోమయ్య,బండి సంజీవులు,బోళ్ల రాఘవులు మరియు ఆరుగురు కో ఆప్షన్ సభ్యులతో ఏకగ్రీవంగా మహాసభ కమిటీని ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు చంద్రబాబు,ప్రధాన కార్యదర్శి మునిగాల రమేష్ లతో కలిసి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ మహాసభ పలు తీర్మానాలకు ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు.ఉచిత చేప పిల్లలకు బదులు సొసైటీలకు నగదు బదులు చేయాలని ప్రతి జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో అధునాతన చేపల మార్కెట్లను నిర్మించాలి. ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు 10 లక్షల సహజ మరణానికి 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి.మహిళా సొసైటీలకు 10 లక్షల రుణ సౌకర్యం కల్పించాలి.50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.ఎన్సీడీసీ ద్వారా మత్స్యకారులకు టు వీలర్ ఫోర్ వీలర్ వెహికల్స్ ఇవ్వాలి.రిజర్వాయర్, చెరువు, కుంటలలో నాసు, ముండ్ల కంపను తొలగించాలి.జిల్లాలో ఉన్న రిజర్వాయర్ లో చేపల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మహాసభ పలు తీర్మానాలను ఆమోదించిందని తీర్మానాల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

## పెద్దవంగర ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా కుమ్మరి రాంమూర్తి



**పెద్దవంగర, జులై 27, (సూర్య న్యూస్)**

పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా కుమ్మరి రాంమూర్తి ఏకగ్రీవంగా నియమితుల య్యారు. పెద్దవంగర మండల కేంద్రములోని సాయి గార్డెన్ లో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించిన విలేకరులు పాత మండల కమిటీని రద్దుచేసి నూతన ప్రెస్ క్లబ్ కమిటీని గౌరవ అధ్యక్షుడు పల్లపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. పెద్దవంగర ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కుమ్మరి రాంమూర్తి, ఉపాధ్యక్షుడిగా రాయారపు రాజు, ప్రధాన కార్యదర్శిగా తులసి వేణు, కోశాధికారిగా జలగం శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కుమ్మరి రాంమూర్తి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని, జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. మిత్రుల సహకారంతో కలంతో పత్రికా రంగానికి మంచి పేరు తీసుక వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గుల్లపల్లి సదానందం, పానుగోతు బాలాజీ, కందుల శ్రీశైలం, సుధా గాని యాకన్న, గంగారపు మధు, చింతల ఐలయ్య, గుండెపుడి చైతన్య శర్మ, మల్లేష్ మొదలగు వారు పాల్గొన్నారు..



## ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**పెద్దవంగర, జులై 27, (సూర్య న్యూస్)**

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని గంటలకు గ్రామ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గంటలకు గ్రామానికి చెందిన బండి సోమలక్ష్మి, ముక్కపూల సంతోష్, గుంటల అమృత లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, పాలకుర్తి యాదగిరి రావు,పూర్ణచందర్, సుధీర్, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో అజ్మీర బాలకిషన్‌కి తీవ్ర గాయాలు



**నర్సింహులపేట జూలై 27 సూర్యా మేజర్ న్యూస్.**

విద్యుత్ షాకుతో అజ్మీర బాలకిషన్ 40 సంవత్సరాలు తీవ్ర గాయాలు. ఆదివారం మండలంలోని గోపతండ గ్రామపంచాయతీ లో గ్రామ సిబ్బంది గా పని చేస్తున్న అజ్మీరా బాలకిషన్ విద్యుత్ ఘాత్కానికి గురయ్యాడు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఒక బజారులో విద్యుత్ రావటం లేదని విద్యుత్ దీపాలు వెలగడం లేదని కొంతమంది ప్రజలు తెలపడంతో కరెంటు స్తంభం ఎక్కి వీధి దీపాలు సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ రావడంతో చెయ్యి పూర్తిగా కాలిపోవడంతో స్తంభం పై నుండి పడిన బాలకిషన్ కోమాలోకి వెళ్లిపోయారు. గమనించిన తోటి సిబ్బంది గ్రామ ప్రజలు108 వాహనములో మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా తంగళ్ళపల్లి మల్లికార్జున చారి

## -ప్రమాణ స్వీకారానికి హాజరైన ఝాన్సీ రెడ్డి



**పెద్దవంగర: జులై 27జీ (సూర్య న్యూస్)జీ**

లయన్స్ క్లబ్ నూతన పెద్దవంగర మండల అధ్యక్షునిగా తంగళ్ళపల్లి మల్లికార్జున చారి నియమితులయ్యారు. మండలంలోని సాయి గార్డెన్ లో లయన్స్ క్లబ్ పెద్దవంగర మండల శాఖ ఆధ్వర్యంలో మూడవ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి హాజరైంది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ లయన్స్ క్లబ్ సేవలను ఈ మండలంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించాలని సూచించారు. కార్యవర్గంలో లయన్ రాపోలు శ్రీనివాస్ కార్యదర్శిగా లయన్ ఎడవెల్లి కోశాధికారిగా ప్రమాణస్వీకారం చేశారు ఈ ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి మాట్లాడుతూ నాకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలతో సభ్యుల సహకారంతో మండలాన్ని ముందు వరుసలో నిలబెడతామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య. కె వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, పరుశరాములు, లక్ష్మీనరసింహారావు, రాజేందర్ రెడ్డి, శారద, ముత్తినేని శ్రీనివాస్, మొర్రిగాడుదుల శ్రీనివాస్, సుభాష్,



# పేద ప్రజలకోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ

## మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు
## రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి కార్డు అందుతుంది కొప్పు శ్రీను

**నెల్లికుదురు జూలై 27 మేజర్ న్యూస్( సూర్య)**

పేదల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతుందని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని మదనతుర్తి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మోజు వెంకటేశ్వర్లు, కొప్పు శ్రీను, ఎండి మౌలానా చేతుల మీదుగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన పథకాలలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు అందించిన ఆదర్శ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులతో విజయభేరి మోగించబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల బిక్షం, జగ్జీవన్, పాము నరేష్ తదితరులు ఉన్నారు.



# వికలాంగుల మహా గర్జనకు చలో హైదరాబాద్

## పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ

**ఆత్మకూరు 27, మేజర్ న్యూస్ (సూర్య):**

ఆత్మకూరు మండల లోని అక్కంపేట గ్రామంలో వికలాంగుల ,వితంతువుల ,ఒంటరి మహిళ, నేత , గీత , బీడీ కార్మికుల పెన్షన్ 6 వేల,4 వేలకు,4 వేలకు,4 వేలకు పెంచాలని , అలాగే పూర్తి స్థాయి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15 వేలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహా గర్జన ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయడానికై త్వరలో హనుమకొండలో జరుగు సన్నాహాక సభకు విచ్చేస్తున్న మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం ఆదివారం వికలాంగుల చేయూత పెన్షన్దారులతో సమావేశం మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ హాజరై మాట్లాడారు. అనంతరం అక్కంపేట గ్రామ వికలాంగుల , చేయూత పెన్షన్ దారుల కమిటీలు . అధ్యక్షులు గోనె జయపాల్ రెడ్డి , ఉపాధ్యక్షులు గోపు రాజయ్య , ప్రధాన కార్యదర్శి సిలువేరు రాజయ్య , కార్యదర్శి : సింగిరెడ్డి సాంబలక్ష్మి ,కార్యవర్గ సభ్యులు : నాగన్నబోయిన కేత , జక్కుల శ్రీలత , కదుదుల రమ చేయూత పెన్ష్ దారుల కమిటీ అధ్యక్షులు గోనే శంకర్,ఉపాధ్యక్షులు మహ్మద్ అస్సాన్ ,ప్రధాన కార్యదర్శి ఇమ్మడి ఐలమ్మ ,కార్యదర్శి ఇమ్మడి ఐలమ్మ. వితంతువుల కమిటీ అధ్యక్షురాలు సిలువేరు కాంత ,ఉపాధ్యక్షురాలు రాయరాకుల రాజమ్మ , ప్రధాన కార్యదర్శి రాయరాకుల సారమ్మ , కార్యదర్శి కొమ్ముల ప్రమీల ఈ కార్యక్రమంలో వేల్పుల గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి , అర్శం సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కలకోటి రాజేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు,ఎర్ర రాము మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు ,రేణుకుంట్ల రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ హనుమకొండ మండలం ఉపాధ్యక్షులు మరియు పెన్షన్ దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందినచో

# పార్టీ గెలుపు సాధ్యం

## ఇంటింటికి సంక్షేమ పథకాలు... కాంగ్రెసు గెలుపుకు సోపానాలు - మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్



**ఆత్మకూరు జూలై 27, మేజర్ న్యూస్ (సూర్య):** టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా నిరుపేదలను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని అవే మన విజయాలకు సోపానాలుగా నిలుస్తాయని మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ అధికారంలో 10 సంవత్సరాలు ఉన్నా కూడా ఒక్క నిరుపేదకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఇందిరమ్మ గృహాలు అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందిస్తున్నారని వాటిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలు మోసం దౌర్జన్యాలను ప్రజలకు తెలియజేయడంతో స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలుస్తారన్నారు. టిఆర్ఎస్ నాయకులు వాళ్లు చేసిన మోసాలను, దౌర్జన్యాలను, దాడులను ప్రజలు మర్చిపోలేదని గుర్తు చేశారు. వాటిని కప్పుపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు పరికరాల వాసు బరిపట్ల కిరీటి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు వెళ్తె వెంకటేశ్వర్లు, గుండెబోయిన శ్యామ్, మండల కిసాన్ సెల్ కన్వీనర్ రేవూరి జయపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కాడబోయిన రమేష్, ఉప్పుల సుదర్శన్, గ్రామ కమిటీ అధ్యక్షులు భయ్య రాజు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు

# బీర్రు ఇద్దయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



**నెల్లికుదురు జూలై 27 మేజర్ న్యూస్( సూర్య)** మండలంలోని మదనతుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీర్రు ఇద్దయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందిన విషయం తెలుసుకొని డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, కాంగ్రెస్ యువ నాయకులు ఆకుతోట సతీష్ ఇద్దయ్య భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారి వెంట మండల యూత్ ప్రెసిడెంట్ మద్ది రాజేష్, కొప్పు శ్రీను, గుగులోతు మధు నాయక్ తదితరులు ఉన్నారు.


# ఆర్ఎస్ఐబిఆర్ తెలంగాణ రాష్ట్ర కో -ఆర్డినేటర్‌గా

# డాక్టర్ భాస్కర్ పవార్

## డాక్టర్ భాస్కర్ పవార్ ను అభినందించిన బీజేపీ రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్



**దేవరుప్పుల (కొడకండ్ల) జూలై 27 మేజర్ న్యూస్ (సూర్య):** గోవా రాష్ట్రములోని గౌరవాడ్లో కలగూట్ పట్టణంలో జరిగిన డ్రీమ్స్ అచ్చివ్మెంట్స్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స తెలంగాణ రాష్ట్ర కో–ఆర్డినేటర్ గా కొడకండ్ల మండలంలోని పెద్ద బావి తండాకు చెందిన డాక్టర్ వాంకుడోత్ భాస్కర్ పవార్ ఎన్నికయ్యారు. గత 20 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో చేస్తునటువంటి సామాజిక సేవ కార్యమాలు, ప్రచారాలు, అవగాహన సదస్సులు, మల్టీ వరల్డ్ రికార్డుగా పేరొందారు. వివిధ స్వచ్ఛంద సేవ సంస్థలలో పని చేస్తూ కన్స్యూమర్ రైట్స్, నిస్సహాయులకు, వయోవృద్దులకు కనీస అవసరాలు తీర్చేవారు. అలాగే వరల్డ్ రికార్డ్స్ తో పాటు దాదాపు వివిధ కార్యక్రమంలో నేషనల్, ఇంటర్నేషనల్ విశిష్ట అవార్డులు వందకి పైగా పొందారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భారతీయ జనత పార్టీ రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్ కుమార్ ఆర్ఎస్ఐబిఆర్ డైరెక్టర్ హారిక సోషల్ జస్టిస్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ బోర్డు జాతీయ కో–ఆర్డినేటర్ కిషోర్ అమర్ కత్రి ఆయుష్మాన్, ఎఫ్.సి.ఐ ఖాది జాతీయ సభ్యులు సత్యనారాయణ ఆర్ఎస్ఐబిఆర్ జాతీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బిసి కళాకారులు తరలిరావాలి

## తెలంగాణ ఉద్యమకారులు, గాయకులు దరువు అంజన్న



**జనగామ జిల్లాసూర్య ప్రతినిధి జూలై 27):-** ఈనెల 28న హైదరాబాద్ జరుగుతున్న బిసి కళాకారుల ఆత్మీయ కలయికకు జనగామ నుండి బిసి కళాకారులు తరలిరావాలని ఓయు జెఏసి చైర్మన్, తెలంగాణ ఉద్యమకారులు, గాయకులు దరువు అంజన్న అన్నారు. ఆదివారం జనగామలో కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వరాచారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజన్న మాట్లాడుతూ బిసి కళాకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రస్థాయి ఆత్మీయ కలయిక ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. సోమవారం హైద్రాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉదయం 11గంటలకు సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో పలు విషయాలపై నిర్ణయాలు, భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని, అలాగే రాష్ట్ర కమిటి ఎన్నిక జరుగుతుందని అన్నారు. జనగామ జిల్లా నుండి బిసి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దరువు అంజన్న కోరారు. ఈ సమావేశంలో కళాకారులు మోహన్ బైరాగి, వి.వెంకటాచారి, జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, చిలుమోజు సాయికిరణ్,లగిశెట్టి ప్రభాకర్, గడ్డం మనోజ్ కుమార్, డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లిలో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**భీమదేవరపల్లి, జూలై 27(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఆదివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా మండలంలోని కొప్పూరు గ్రామంలో కొప్పూరు నుంచి కొత్తపల్లి గ్రామానికి రూ.3.9 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు. అక్కడి నుంచి ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో నిర్వహించిన కథోత్సవం-2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కథా పోటీల్లో గెలుపొందిన విజేతలను మంత్రి పొన్నం అభినందించారు. అనంతరం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని దేవాలయం కమాన్ వద్ద త్రిశూల చౌరస్తాకు భూమి పూజ చేశారు. ఆలయంలో వీరభద్ర స్వామి నక్షత్ర దీక్ష స్వీకరించిన స్వాములతో అల్పాహారం సేవించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, సీఎం ఓఎస్డి వేముల శ్రీనివాస్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, కవి, రచయిత అందె శ్రీ, ఎమ్మార్వో రాజేష్ , ఎంపీడీవో వీరేశం, స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్, డా బాబు జగ్జీవన్ రావు ల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే

**మహబూబాబాద్ జులై 27 మేజర్ న్యూస్ (సూర్య)**



మహబూబాబాద్ మండలం మాధవాపురం గ్రామంలో డా"బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు ల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, లు మాజీ ఎంపీ రామసాయం సురేందర్ రెడ్డి,నూకల అభినవ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్,బాబు జాగ్జీవన్ రావు ల విగ్రహాలను ఆవిష్కరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. డా"బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని తెలిపారు.ప్రతి ఒక్కరు డా"బి ఆర్ అంబేద్కర్ ,బాబు జాగ్జీవన్ రావు ల తయారు కావాలని అంతేకాకుండా అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే నేడు మనల్ని ఉన్నత స్థాయిలో ఉండడానికి తోడ్పడుతుంది, కావున మనలో చైతన్యస్ఫూర్తి తో మనం ముందుకు సాగుతూ వారి జ్ఞాపకాలను స్మరించుకుందం అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రకాష్ రెడ్డి,నాయకులు ,మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రామ్ రెడ్డి ,మద్ది వెంకట్ రెడ్డి,దళిత సంఘ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ పోరిక బలరాం నాయక్...



**కేసముద్రం, జూలై 27:**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కట్టుకాల్వ తండాలో ఆదివారం సాయంత్రం తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మహబూబా బాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.గిరిజనుల సంస్కృతికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుంద న్నారు.గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండగ తీజ్ అని భక్తి శ్రద్ధలతో జరుపు కోవాలన్నారు.తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని పాటలు పాడుతూ, గిరిజన నృత్యం చేస్తున్న గిరిజన మహిళలతో కలిసి ఎంపీ బలరాం నాయక్ గోధుమ గడ్డి గుట్టలను తలపై పెట్టుకున్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని ఎంపీ అన్నారు .శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనం అన్నారు. ప్రకృతి తమను చల్లగా చూడాలని కోరుకున్నారు. పూలను,ప్రకృతి ని ఆరాధిస్తూ పండుగలు జరుపుకోవటం మన సంస్కృతి, సంప్రదా యాలకు చిహ్నంగా మారిందని ఎంపీ బలరాం నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, బండారు దయాకర్, మార్కెట్ డైరెక్టర్స్ చిదురాల వసంత రావు, ఎండీ ఆయుబ్ ఖాన్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,బధ్య నాయక్, తరాల సుధాకర్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు రఫీ, రషీద్, బాదావత్ సుమన్, బాల,హనుమ, చేడుపల్లి ఎలేందర్, మాజీ ఉప సర్పంచ్ రఫీ,రాపోలు శ్రీనివాస్,రాజేష్,నయీం,అఖిల్, ఫణి, హరి కృష్ణ, ఎండీ సమీర్, సేవల్, సుందర్ వెంకన్న, ఉప్పునూతల శ్రీను, సురేష్, బానోత్ వెంకన్న, యాకుబ్,చందు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ గెలుపు కోసమే అహర్నిశలు కృషి చేస్తా

**నెల్లికుదురుజులై27మేజర్ న్యూస్(సూర్య)**



భారతీయజనతాపార్టీ స్థానిక ఎన్నికలలో విజయభేరి లా అహర్నిశలు కృషి చేస్తానని మండల ప్రధానకార్యదర్శి రాసయాకిరెడ్డి అన్నారు. శనివారం మండలం లోని రావిరాల గ్రామానికి చెందిన బిజెపి ప్రధాన కార్యదర్శి రాసయాకిరెడ్డి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అమలుపరిచే పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ గ్రామ గ్రామాన బూతు కమిటీలతో కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసేలా బాధ్యత వహించి బిజెపి పార్టీవిజయం సాధించేలా కృషి చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతోబాధ్యత ఇచ్చినందుకు తగిన న్యాయం చేస్తానని అన్నారు.ప్రధాన కార్యదర్శిగా బాధ్యత ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు,మండల ప్రబారిచల్పూరివెంకన్న, మండల అధ్యక్షులు చందురాజుయాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాకతీయ వెంటేజ్ బి కే ఆర్ ఎనక్లేవ్ కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే నాగరాజు.

**హసన్పర్తి, జులై 27, మేజర్ న్యూస్ (సూర్య).**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని హసన్పర్తి కాకతీయ వెంటేజ్ బి కే ఆర్ ఎనక్లేవ్ కూడా లేఅవుట్ లోని సమస్యలను, మిషన్ భగీరథ నీళ్లు, కరెంట్, తదితర సమస్యలను త్వరలోనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం హసన్పర్తి లోని కాకతీయ వెన్టేజ్ ను సందర్శించారు. అనంతరం కాకతీయ వెంటేజ్ బి కే ఆర్ ఎనక్లేవ్ కూడా లే అవుట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు గారిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఎస్సి డిపార్ట్మెంట్ నాయకులు పులి అనిల్ కుమార్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, బి కే ఆర్ ఎనక్లేవ్ అసోసియేషన్ అధ్యక్షుడు, సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి రిలే నిరాహారదీక్షలు ప్రారంభం

## - యాసారపు కరుణాకర్

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి. జులై 27):-**

జనగామ జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షులు యాసారపు గత ఆరు నెలల నుండి కలెక్టర్, ఎంఎల్ఎ,ఎంపీ,మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చినా కానీ గానుగుపహాడ్ వద్ద అసంపూర్తి గా ఉన్న వంతెన మరియు వర్షాలకు కూలిపోయి చిటకోడూరు వంతెన పనులు ప్రారంభం కాలేదు అని ఎన్ని ప్రమాదాలు జరిగినా అధికారులకు,ఎంఎల్ఏ,నాయకులకు పట్టించుకోకపోవడం తో రేపటి నుండి జనగామ కలెక్టర్ కార్యాలయం వద్ద పార్టీలకు అతీతంగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని గానుగుపహాడ్ చిటకోడూర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి ఇరుగు సిద్దులు,సాట్ల బాలరాజు, దడిగే సందీప్,సదానందం తదితరులు పాల్గొన్నారు

